# తపస్వి - క్రీడా / సినిమా

తెలుగు దినపత్రిక

ఆట... మాట... వినోదం...
ప్రజలతం... ఎప్పుడూ...

టీ మీడియా అనుబంధం

క్రీడలతో ఉత్సాహం...
సినిమాతో సంబరాలు...

శుక్రవారం, 2026 సెప్టెంబర్ 11 | సత్యం | సమగ్రం | స్ఫూరిదాయకం | పేజీలు: 8 | ధర: రూ:5/-


మహిళల ఆసియా కప్

## భారత్‌ను ఆపతరమా.. బ్యంగ్లాతో సెమీస్ పోరు




మహిళల ఆసియా కప్‌లో టైటిల్ ఫేవరెట్టుగా బరిలోకి దిగి ఓటమన్నదే లేకుండా ఆడుతున్న భారత్ సెమీఫైనల్ పోరుకు సిద్ధమైంది. గురువారం జరిగే సెమీస్‌లో హర్మన్‌ప్రీత్ సేన.. బంగ్లాదేశ్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. గ్రూప్ దశలో ఆడిన మూడు మ్యాచుల్లోనూ పూర్తి ఏకపక్ష విజయాలు సాధించిన భారత జట్టు జోరును అడ్డుకోవడం నిగర్ సుల్తానా సారథ్యంలోని బంగ్లా జట్టుకు శక్తికి మించిన పనే. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్.. ఇలా ఏ విభాగంలోనూ బంగ్లా. టీమిండియాకు దరిదాపుల్లో కూడా లేదు. గ్రూప్ దశలో శ్రీలంకతో ఓడిన ఆ జట్టు ఇండోనేషియా, యూఏఈ వంటి అనామక జట్లపై గెలిచి సెమీస్ చేరింది. ఇక గత పోరులో దాయాది పాకిస్థాన్‌ను చిత్తుగా ఓడించడం హర్మన్ సేన ఆత్మవిశ్వాసాన్ని అమాంతం పెంచేసింది.

## అల్కరాస్ జైట్ క్వార్టర్స్‌లోనే




యూఎస్ ఓపెన్‌లో అతి పెద్ద సంచలనం. గాయం నుంచి కోలుకొని వచ్చి వరుస విజయాలతో దూసుకెళ్తున్న డిఫెండింగ్ చాంపియన్, స్పెయిన్ స్టార్ కార్లోస్ అల్కరాస్‌కు షాక్ తగిలింది. గ్రాండ్‌స్లామ్‌లో వరుసగా 18 మ్యాచ్‌లల్లో ఓటమి ఎరుగని అతని విజయయాత్రకు బ్రేక్ పడింది. బుధవారం అర్ధరాత్రి ఉత్కంఠగా సాగిన క్వార్టర్ ఫైనల్ పోరులో అమెరికా యువ ఆటగాడు, 8వ సీడ్ ఫ్రిట్జ్ 6-7 (5/7), 6-1, 6-3, 1-6, 7-6 (10/7)తో రెండో సీడ్ కార్లోస్‌కు షాక్ ఇచ్చాడు. 4 గంటల 28 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్ స్థానిక కాలమానం ప్రకారం తెల్లవారుజామున 3:33 గంటలకు ముగిసింది. యూఎస్ ఓపెన్ టోర్నీ చరిత్రలోనే అత్యంత ఆలస్యంగా ముగిసిన మ్యాచ్‌గా ఇది రికార్డులకెక్కింది.

## కుర్రాళ్ల గోల్స్ వర్షం




జూనియర్ ఆసియా కప్‌లో డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగిన భారత పురుషుల హాకీ జట్టు దుమ్మురేపింది. గోల్స్ వర్షంతో తడిసి ముద్దయిన పోరులో భారత్ 15-0తో చైనీస్ తైపీని చిత్తుగా ఓడించి సెమీస్‌కు చేరుకుంది. భారత జట్టులో కెప్టెన్ అన్మోల్ ఎక్కా (25, 29, 32, 33, 45, 51వ నిమిషాల్లో) ఆరు గోల్స్‌తో దెచ్చిపోగా ఆర్యన్ (17, 52, 53) మూడు గోల్స్ చేశాడు. హర్ద్యాల్ (48, 53) రెండు గోల్స్‌తో మెరిశాడు. అమ్మాయిల విభాగంలో చైనాతో జరిగిన తమ ఆఖరి పూల్ మ్యాచ్‌ను డ్రా చేసుకున్న భారత్.. క్వార్టర్స్‌లో పాకిస్థాన్‌తో తలపడనుంది.



## మైదానంలోకి హార్దిక్ పాండ్యా రీఎంట్రీ




టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా మళ్లీ మైదానంలోకి దిగేందుకు సిద్ధమయ్యారు. అక్టోబర్ 6 నుంచి ప్రారంభం కానున్న ఆస్ట్రేలియా ఏ జట్టుతో జరిగే వన్డే సిరీస్ కోసం బీసీసీఐ ఆయనను ఇండియా ఏ జట్టుకు ఎంపిక చేసింది. రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్సీలో పాండ్యా బరిలోకి దిగనుండటం క్రికెట్ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠను రేపుతోంది. భారత క్రికెట్‌లో అత్యుత్తమ ఫాస్ట్ బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా ఎదిగిన హార్దిక్ పాండ్యా గత కొద్దికాలంగా గాయాల సమస్యలతో తీవ్రంగా సతమతమవుతున్నారు. 2018 నుంచి టెస్టు మ్యాచ్‌లకు దూరమైన ఆయన, వైట్ బాల్ ఫార్మాట్‌లో భారత జట్టుకు ఎంతో కీలకమైన ప్లేయర్‌గా నిలిచారు. అయితే వరల్డ్ కప్ తర్వాత జరిగిన న్యూజిలాండ్, ఇంగ్లాండ్, జింబాబ్వే పర్యటనలతో పాటు సెప్టెంబర్ 13 నుంచి ప్రారంభమయ్యే అఫ్గానిస్థాన్ సిరీస్‌కు కూడా అందుబాటులో లేకుండా పోయారు. వరుస గాయాల కారణంగా వైట్ బాల్ జట్లలో కూడా ఆయన ఉనికిపై సందేహాలు వ్యక్తమవుతున్న తరుణంలో ఈ అప్‌డేట్ ఊరటనిచ్చింది.

## ‘సర్దార్ 2’ మూవీ రివ్యూ




కార్తి హీరోగా పి.ఎస్. మిత్రన్ దర్శకత్వంలో తెరకెక్కిన ‘సర్దార్ 2’ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మొదటి భాగం లాగే ఇందులోనూ యాక్షన్, థ్రిల్లర్, ఎమోషన్ మేళవింపు కనిపిస్తుంది. దేశ భద్రత, గూఢచారి కథాంశంతో సాగే ఈ చిత్రంలో కార్తి తన నటనతో మరోసారి మెప్పించాడు. సాంకేతికంగా చిత్రానికి ఉన్నత స్థాయిలో. ఫ్యాన్స్, యాక్షన్ లవర్స్‌కి ‘సర్దార్ 2’ మంచి అనుభవాన్ని అందిస్తుంది.

మొత్తంగా: యాక్షన్ థ్రిల్లర్ ప్రేమికులకు తప్పక చూడాల్సిన సినిమా.

★★★★☆ (4/5)

## ఎట్టకేలకు సెన్సార్ పూర్తి చేసుకున్న ప్రశాంత్ నీల్ ‘418’..




ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ ‘418’ ఎట్టకేలకు సెన్సార్ పూర్తి చేసుకుంది. రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా రూపొందుతున్న ఈ చిత్రంపై ప్యాన్‌ఇండియా భారీ అంచనాలు నెలకొన్నాయి. సెన్సార్ బోర్డు నుంచి యు/ఎ సర్టిఫికెట్ లభించినట్లు సమాచారం. విజువల్స్, యాక్షన్, ఎమోషన్స్ పరంగా మరో స్థాయిలో ఉండబోతుందని చిత్ర వర్గాలు తెలిపాయి. త్వరలోనే విడుదల తేదీపై అధికారిక ప్రకటన రానుంది.

ప్రభాస్ - ప్రశాంత్ నీల్ కాంబోపై అంచనాలు అమాంతం!